సూర్య 2024
పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
సూర్య కరీంనగర్ యూనిట్ కార్యాలయం

కరీంనగర్
సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
సోమవారం 01 జనవరి 2024 8 పేజీలు

# దేవుని ఆస్తులు దర్జాగా వాడకం

- రామాలయం భూముల్లో ప్రైవేట్ సంస్థల వాహనాల పార్కింగ్
- అధికారుల అ"శ్రద్ధ" వారికి వరం



**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో కొందరు దేవుని విలువైన ఆస్తులను దర్జాగా వాడేస్తు దేవుని ఆస్తులను ఎలాగైనా వాడొచ్చు అనుకుంటున్నారు. రామాలయం విలువైన భూములను తమ స్వంత అవసరాలకు యదేచ్ఛగా వాడుకుని కొంతవరకు తమ వ్యాపార లావాదేవీల్లో ఆర్థిక భారాన్ని తగ్గించుకుంటున్నారు. జిల్లా కేంద్రంలోని ఖరీదైన ఏరియాగా గుర్తింపు పొందిన ప్రాంతంలో దేవుని ఆస్తులు ప్రైవేట్ సంస్థలకు పార్కింగ్ స్థలాలుగా మారుతున్నాయి. దేవుని ఆస్తులను కాపాడాల్సిన అధికారుల అ"శ్రద్ధ" ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వారంలా మారుతుంది. జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో విద్యానగర్ రామాలయానికి కోట్ల విలువైన భూములు ఉన్నాయి. ఈ భూములు దేవాదాయ శాఖ పరిధిలో ఉండగా గతంలో అధికారుల నిర్లక్ష్యంతో కొంతమేరకు భూములు కబ్జాకు గురైనట్లు అప్పట్లో ఆరోపణలు

(మిగతా 2లో)

## చివరి ఆయకట్టు వరకు నీరందించాలి

# ఆరుతడి పంటలకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

- ఎరువులు, నకిలీ విత్తనాలపై కఠినంగా వ్యవహరిస్తాం
- యాసంగి పంటల కోసం ఎల్ఎండి రిజర్వాయర్ నుండి నీరు విడుదల
- రేషన్ కార్డు లేని వారు కూడా ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వ్యవసా యానికి, పొలా లకు వరి, ఆరు తడి పంటలకు నిరాటంకంగా నీటిని అంది స్తామని, ఆరు తడి పంటలకు రైతులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఆదివారం యాసంగి 2023-24 కొరకు ప్రొఫెసర్ జి వి సుధాకర్ రావు లోయర్ డ్యామ్ నుండి ప్రధాన కాలువ (దిగువ మానేరు) ద్వారా మంత్రి



నీటిని జిల్లా కలెక్టర్, మానకొండూరు ఎమ్మెల్యే తో కలిసి విడుదల చేశారు. మాట్లాడుతూ రైతులంటేనే కాంగ్రెస్ అని కాంగ్రెస్ అంటేనే రైతు అని అన్నారు. ప్రజలు కోరుకున్న మార్పు రావాలని 2023 సంవత్సరమును మార్పుకు నాందిగా, స్ఫూర్తిగా తీసుకొని 2024 సంవత్సరంలో శుభప్రదంగా జరగాలని రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని అన్నారు. ఎల్ఎండి నీటి సామర్థ్యం 24 టీఎంసీ (మిగతా 2లో)

# కోరుట్లను కమ్మేసిన పొగ మంచు

**సూర్య, కోరుట్ల టౌన్**

చలి ఉగ్రరూపం వెరసి ఆదివారం ఉదయం కోరుట్లను పొగ మంచు కమ్మేసింది. కొన్ని మీటర్ల దూరం వరకు ఏమీ కనిపించని విధంగా దట్టంగా పొగ మంచు అలుముకుంది. పచ్చని ప్రకృతిపై తెల్లని పొగ మంచు సోయగం చూపర్లను ఆకర్షించింది.



మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
సురభి
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
We Care...
డా॥ తిరుపతి జక్కని
M.D. (Gen, Med)
జనరల్ ఫిజీషియన్, కరీంనగర్

2024
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలతో..
'Thrombolysis'
తలనొప్పి, మెడనొప్పి
ఫిట్స్, పక్షవాతము
నరముల సమస్యతో
సతమతమవుతున్నారా?
సిటి న్యూరో మల్టీస్పెషాలిటి హాస్పిటల్
యశోద డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రక్క సందిలో, జంబిగద్దె టూ గొల్లపల్లి రోడ్,
అశోక్‌నగర్, జగిత్యాల. ఫోన్: 08724-295678, 8074270700

# దేవుని ఆస్తులు దర్జాగా వాడకం

(మొదటి పేజీ తరువాయి)

వినిపించాయి. ఈ నేపథ్యంలో అధికారులు సర్వే చేసి రామాలయం విలువైన భూములను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అధికారులతో పాటు ఆలయ పాలకవర్గం రామాలయం భూముల రక్షణలో సతమతమవుతున్నారు. జగిత్యాల పట్టణంలోనే అత్యంత ఖరీదైన ప్రాంతంగా పేరు ఉన్న రామాలయం ఏరియాలో కబ్జాదారుల కన్ను ఎల్లప్పుడూ ఈ భూములపైనే ఉంటుంది. ఇదిలా ఉండగా ఈ ప్రాంతంలో కొద్ది సంవత్సరాల నుండి ఓ ప్రైవేట్ ఆసుపత్రిని నిర్వహిస్తున్నారు. ఆసుపత్రి యాజమాన్యానికి సొంత అంబులెన్సులు కలిగి ఉండగా వీటి పార్కింగ్ కోసం రామాలయం భూములను దర్జాగా వాడుకుంటున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఆయా వ్యాపార, వాణిజ్య సముదాయాలు, ప్రైవేటు ఆసుపత్రులు తమ వద్దకు వచ్చే వినియోగదారులు, రోగుల వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత సంబంధిత యాజమాన్యాలదే ఉంటుంది. కాగా ఈ ప్రైవేటు ఆసుపత్రికి పార్కింగ్ కోసం సెల్లార్ నిర్మించినప్పటికీ ఆసుపత్రికి నిత్యం రోగుల తాకిడి ఎక్కువగా ఉండటంతో వాహనాలు రోడ్డుపైన నిలిపే పరిస్థితి నెలకొంది. ఆసుపత్రి సొంత అంబులెన్సులను మాత్రం సమీపంలోని రామాలయానికి చెందిన భూమిలో పార్కింగ్ స్థలంలా వాడుకొని అంబులెన్స్ లను అక్కడ నిలిపి ఉంచుతున్నారు. కాగా నిత్యం రోగుల తాకిడితో లక్షలు గడిస్తున్న ఆసుపత్రి యాజమాన్యం పార్కింగ్ సౌకర్యం కల్పించడం పట్ల కక్కుర్తి వైఖరి ప్రదర్శించడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రామాలయం విలువైన భూములను పార్కింగ్ స్థలంలా వాడుకొని వాటికోసం కనీస అద్దె కూడా చెల్లించకపోవడం శోచనీయం. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు రామాలయం విలువైన భూములను ప్రైవేటు సంస్థలకు పార్కింగ్ స్థలాలుగా మారకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**ఆసుపత్రి యాజమాన్యం ఎలాంటి అద్దె చెల్లించడం లేదు**

**కాశెట్టి తిరుపతి, ఆలయ ఛైర్మెన్**

ఆసుపత్రి యాజమాన్యం తమకు ఎలాంటి అద్దె చెల్లించడం లేదు . ఆ స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశాం. రామాలయం భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుంటాం. ఆ ప్రాంతంలో ఎలాంటి వాహనాల పార్కింగ్ కు అనుమతి లేదు.

## చివరి ఆయకట్టు వరకు నీరందించాలి ఆరుతడి పంటలకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

అని ప్రస్తుతం రిజర్వాయర్ లో నీటి నిల్వ19.646 ఉందని, మీట్ మానేర్ 22 టీఎంసీ నీటి సామర్థ్యం అని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు వ్యవసాయ రంగానికి, ఆరుతడి పంటలకు నిరాటంకంగా నీటిని అందించడం జరుగుతుందన్నారు. ఎస్ఆర్ఎస్ పి 146 km సూర్యాపేట 284 km 346 వరకు 3.98 లక్షల ఎకరాలకు నీటీని పారకం చేయడం జరుగుతుంది అని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కారు జన రూపొందించాలని అధికారులకు సూచించారు. రైతులు నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని వాణిజ్య పంటలు, ఆరుతడి పంటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి తెలిపారు. రైతులంటేనే కాంగ్రెస్– కాంగ్రెస్ అంటేనే రైతులని నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారెంటీ ల దరఖాస్తులలో రేషన్ కార్డు లేనివారి దరఖాస్తులను కూడా తీసుకుంటామని, ఎక్కడ కూడా దరఖాస్తులను తిరస్కరించారని, ఏ సమస్య ఉన్న దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. ఆరు గ్యారెంటీ లలో ఒకటైన మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 48గంటల్లోనే అమలు చేయడం జరిగిందని ఇప్పటివరకు 6 కోట్ల మందికి పైబడి మహిళలు బస్సులలో 0 టికెట్ పై ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. నూతనంగా 1050 బస్సులను విడతల వారీగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. జంట నగరాల కోసం 500 జిల్లాల కోసం 500 బస్సులను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు రద్దీని నియంత్రించడానికి అదనంగా బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, మెరుగైన పాలన అందించడం కోసం సలహాలు సూచనలు ఇచ్చిన స్వీకరిస్తుందన్నారు. ప్రగతి భవన్ ను ప్రజా భవనంగా మార్చడం జరిగిందని నూతన సంవత్సరంలో అన్ని శుభ పరిణామాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు ఎమ్మెల్యే, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఈఎంసి శంకర్, ఎస్. ఈ. శివకుమార్ , ఈ ఈ నాగభూషణం, ఆర్డిఓ మహేశ్వర్, తాసిల్దారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జోష్గా నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన అల్ఫోర్స్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రతి విద్యార్థి నూతన సంవత్సరంలో ఆశయాలను ఏర్పరచుకోవాలని, సాధించే దిశగా పయనించి ఘనవిజయాలను నమోదు చేయాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు . కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్ ప్రాంగణంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో వేడుకగా విద్యార్థుల కేరింతల మధ్య నిర్వహించినటువంటి “2024 నూతన సంవత్సర వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల హర్షధ్వనుల మధ్య ప్రత్యేకంగా రుపొదించిన కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కళల పట్ల తెలియపర్చాలని, వాటిలో పాల్గొనడమే కాకుండా ప్రోత్సాహం అందించాలని సూచించారు. నిత్యం తరగతి గదుల్లో నిమగ్నమైన విద్యార్థులకు ఉపశమనం కోసమై




వివిధ వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, వారిని లక్ష్యలను సాధించే విధంగా ప్రేరణ అందిస్తూన్నామని తెలుపుతూ తల్లితండ్రుల ఆశయాలకు అనుగుణంగా మెదిలి సాధించి ఖ్యాతి గడించాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యా సంస్థలు 2023లో అనేక సంచలనాత్మక ఫలితాలను సాధించి యావత్ తెలంగాణకు ఆదర్శంగా నిలుస్తూ ఉత్తమమైన విద్యనందిస్తూ అగ్రగామిగా కొనసాగుతున్నదని అభిప్రాయపడ్డారు. విద్యర్థులకు అన్ని వసతులను కల్పిస్తూ ఉత్తమంగా తీర్చిదిద్దుతన్నామని తెలుపుతూ భారతదేశ ప్రతిష్టాత్మాక విద్యసంస్థలైన ఐఐటిల్లో, ఐఐఎంలో, ఎయిమ్స్, ఎన్ఐటిల్లో, ప్రముఖ వైద్య కళాశాలల్లో విద్యనుభ్యసిస్తూ ఉన్నతంగా ఉంటున్నారని కొనియాడారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి “హ్యాపీ డేస్”, “డింభా....డింభా”, “శివవైభవం”, “రామయ్య వస్తావయ్యా....”, “ఏదిల్ మేరా దిల్”, “ఏ లాల్ దార్వజా....” వలు జానపద నృత్యాలు చాలా ఆకర్షించాయి. విద్యార్థులు చేపట్టినటువంటి నయా .... .... వినోదభరిత కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల సామూహిక నృత్యం జోష్ నింపింది,కార్యక్రమానికి వన్నె తెచ్చింది. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.




## బైక్ అదుపుతప్పి యువకులకు గాయాలు

**సూర్య, బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం అనంతపల్లి తడగొండ శివారులో బైక్ అదుపుతప్పి యువకులకు గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బూరుగుపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి అభి బోయినపల్లి చెందిన గణేష్ ద్విచక్ర వాహనంపై అనంతపల్లి నుంచి తడగొండ వైపు వెళ్తున్నారు తడగొండ శివారులోకి చేరుకోగానే బైక్ అదుపుతప్పడంతో కింద పడిపోయారు. ప్రమాదం లో అభికి తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 లో చికిత్స నిమిత్తం కరీంనగర్ కు తరలించారు.

## అధిక డిస్కౌంట్ల ఆశ చూపి భారీగా ఆన్లైన్ మోసాలు.

**సూర్య, ఇల్లందకుంట**



ప్రస్తుతం ప్రజలు ఆన్లైన్ షాపింగ్ కి బాగా అలవాటు పడిపోయారు. అప్పుడప్పుడు కొన్ని వెబ్సైట్ల వల్ల ప్రజలు మోసాలకు గురి అవ్వడం సర్వసాధారణమైపోయింది. అలాంటి సంఘటన ఇల్లందకుంట మండలంలో చోటుచేసుకుంది. మండలానికి చెందిన ఒక మహిళ ఆన్ లైన్ షాపింగ్ లో భాగంగా అధిక డిస్కౌంట్ కు ఆశపడి మోసపోయిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. బాధితురాలు షాప్సి లో హెడ్ సెట్ బుక్ చేస్తే దానికి బదులు రూ.2 బిస్కెట్ ప్యాకెట్ పార్సల్ రావడం చూసి ఆశ్చర్యానికి గురై తనకు ఫోన్ చేసిన పార్సిల్ బాయ్ ని ఇదేంటి అని అడగగా తనకేమీ తెలియదని మాకు డైలీ చాలా పార్సల్స్ వస్తాయని వాటిని డెలివరీ చేయడం వరకే మా బాధ్యత అని అన్నారని తెలిపారు. కంపెనీ వారు అసలు కరెక్ట్ ప్రోడక్ట్ పంపించారా.. ఒకవేళ పంపిస్తే మధ్యలో ఏమైనా గందరగోళం జరిగిందో తెలువక చివరికి తను మోసపోయానని తెలుసుకొని తనలాగా అధిక డిస్కౌంట్లకు ఆశ పడి ఆన్లైన్ మోసాలకు గురి కావద్దని వేడుకుంది.

## కుంగ్ ఫు-డూ ఆధ్వర్యంలో బెల్టుల ప్రధానోత్సవం.



**సూర్య,రాయికల్**

కుంగ్ ఫు– డూ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో మాస్టర్ లు కనుక ప్రభాకర్, ప్రవీణ్ ల వద్ద సంవత్సరం పాటు శిక్షణ పొందిన 25 మంది విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఇందులో ఇద్దరు ఎల్లో బెల్ట్ ఐదుగురు గ్రీన్ ఐదుగురు మెరూన్ పదిమంది బ్రౌన్ ముగ్గురు బ్లాక్ బెల్ట్ లను పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రాండ్ మాస్టర్ కంటేశ్వర్,అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ హరికృష్ణ లు హాజరై విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.కటాస్ లలో కొత్త మెలకువలు నేర్పించారు.అతిథిగా హాజరైన మునిసిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు విద్యార్థులను అభినందించి ,భవిష్యత్తులో మార్షల్ ఆర్ట్స్ లో రాయికల్ కు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా విస్డం హై స్కూల్ అధినేత ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి వ్యవహరించగా వేల్పుల గంగారాజం, పడకంటి గోపి, మాస్టర్లు వెంకట్,చిరంజీవి,గణేష్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నిఖిల్, రాహుల్లు ఎంపిక

**సూర్య, హుజురాబాద్:**

ఈనెల 11 నుంచి 14 తేదీ వరకు గజ్వేల్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి మెగా కబడ్డీ పోటీలకు హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని వి .ఎస్ .ఆర్. డిగ్రీ కళాశాల విద్యార్థులు నిఖిల్ రెడ్డి, రాహుల్ లు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి .వి .ఎన్. హనుమకుమార్, ఫిజికల్ డైరెక్టర్ సిద్ద మల్ల విజయ్ లు తెలిపారు, కబడ్డీలో అత్యంత ప్రతిభ చూపడంతో వీరు రాష్ట్రస్థాయికి ఎదిగారని మరిన్ని బహుమతులు పొందాలని అన్నారు ,కాగా వీరిని కళాశాల యాజమాన్యం అధ్యాపకులు అభినందించారు

# బిఆర్ఎస్ నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నారు

## - కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల నియోజకవర్గం లోని బిఆర్ఎస్ నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలోని ఏడు విలీన గ్రామాలపై మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చేయడాన్ని విమర్శించారు. విలీన గ్రామాల ప్రజల అభిష్టానికి వ్యతిరేకంగా ఆ గ్రామాలను సిరిసిల్ల మున్సిపల్ లో కలిపింది ఎవరని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు విలీన గ్రామాలను తిరిగి గ్రామపంచాయతీలుగా మార్చడం ఎందుకు సాధ్యం కాలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్న కేకే మహేందర్ రెడ్డి,తాము గడిల పాలన కొనసాగించబమన్నారు.తాను సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఓడిపోయినా తమ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి ప్రజలకు ఇచ్చిన



హామీలన్నీ నెరవేరుస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో పై 6 గ్యారంటీలో రెండింటిని అమలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఆటో కార్మికులను ఆదుకుంటామన్న ఆయన ఇప్పటికే సంవత్సరానికి 12000 రూపాయలు ఆటో కార్మికులకు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది అన్నారు.కొందరు అనాలోచిత నిర్ణయాలతో మా ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారని,రాజకీయ లబ్ది కోసమే తమపై ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. సిరిసిల్లలో పాలిస్టర్, కాటన్ పరిశ్రమతో పాటు నేత కార్మికులను ఆదుకుంటూ సిరిసిల్లకు పునర్వైభవం తీసుకొస్తామని కేకే మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ అధికారం లో ఉన్నప్పుడు సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమకు కరెంటు సబ్సిడీ ఎందుకు ఇవ్వలేదో ప్రజలకు చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభవృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని కేటీఆర్ ను కోరుతున్నానని,చిల్లర మాటలు, చేష్టలు చేస్తే ఊరుకునేది లేదని కేకే మహేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకె మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు గడ్డం నరసయ్య ల్, పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖాజా,వైద్య శివప్రసాద్, గొనెఎల్లప్ప, మ్యాన ప్రసాద్, జలగం ప్రవీణ్, మహమ్మద్ ముస్తఫా, ఎల్లే లక్ష్మీనారాయణ, అడ్డగట్ల శంకర్, దూబాల వెంకటేశం, స్వర్గం రాజు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం బి ఎం ఎస్ రాజీలేని పోరాటం

## - బి ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం భారతీయ మజ్దూర్ సంఘ్ ( బి ఎం ఎస్) రాజీ లేని పోరాటం చేస్తుందని బి ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ జి అన్నారు . ఆదివారం కరీంనగర్ లోని స్థానిక విద్యార్థి భవన్లోభారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా కరీంనగర్ లో అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారని, ఆ కార్మికుల కుటుంబాల అభివృద్ధి , సంక్షేమం కోసం బి.ఎం.ఎస్ ముందుండి పోరాటం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, 13 సం,, లుగా కార్మికులు కనీస వేతన చట్ట సవరణ కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రస్తుత ప్రభుత్వం ఐన కార్మికులను గుర్తించి కనీస వేతన చట్ట సవరణ చేసి, కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కన్వీనర్ పప్పుల సురేష్ మాట్లాడుతూ కార్మికులను విస్మరించే ప్రభుత్వాలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. జిల్లాలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బిఎంఎస్ ముందుండి



పోరాటం చేస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పసుల శ్రవణ్, తొర్తి శ్రీనివాస్, గజ్జెల హరికాంత్, నోముల ప్రసాద్, నక్క అరుణ్, ఆముదుర్తి రవి, రేణిగుంట శంకర్, ఆకుల తిరుపతి, బూర్ల తిరుపతి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "తుమ్మనపల్లి" ముందస్తు జన్మదిన వేడుకలు

## - వృద్ధాశ్రమంలో అన్నదానం

**సూర్య, తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో తుమ్మనపల్లి శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా ముందస్తుగా శీనన్న యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. లాంగ్ లీవ్, లాంగ్ లీవ్ శ్రీనివాస్ రావు అంటూ నినాదాలు చేశారు. అనంతరం కరీంనగర్ పట్టంలోని వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటి మధుకర్ మాట్లాడుతూ. .నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు నిరుపేదలకు చేసిన సేవలు మరువలేనివని యువసేన సభ్యులు గుంటి మధుకర్ అన్నారు. యువసేన ఆధ్వర్యంలో మండలంలో మరెన్నో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పొట్ట శ్రీనివాస్, గొల్ల గణేష్,శానగొండ కమలాకర్, ఆసోద సురేష్, అజయ్, రాజు, నిసార్, సాగర్, అనిల్, రమేష్ ఉన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు వివాహ ఆహ్వానం అందించిన ఎమ్మెల్సీ రమణ

**సూర్య జిగిత్యాల ప్రతినిధి**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ ఎల్ రమణ కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరు కావాలని వివాహ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దంపతులకు వారి నివాసం లో అంద చేశారు ఎమ్మెల్సీ ఎల్ రమణ. ఆయన వెంట ముప్పాల రామచంద్ర రావు, ఐల్నేని సాగర్ రావు, వోద్దినేని హరిచరణ్ రావు తదితరులున్నారు.

# జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన ప్రణవి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ కు చెందిన 8వ తరగతి చదివే మండల ప్రణవి జాతీయ స్థాయి వ్యాసరచన పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి పొందింది. ఇటీవల రిలయన్స్ ఫౌండేషన్ ద్రిష్టి సంస్థ సంవత్సరంలో తన ఉద్యోగుల పిల్లలకు " మై ఇండియా మై ల్యాండ్ ఆఫ్ డైవర్సిటీ అండ్ కల్చర్ " అనే అంశంపై జాతీయ స్థాయిలో వ్యాస రచన పోటీలు నిర్వహించగా ఎం. ప్రణవి పాల్గొని ప్రథమ బహుమతి సాధించింది. బహుమతి పొందిన ప్రణవికి రిలయన్స్ ఇండస్ట్రియల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముఖేష్ డి. అంబానీ, ఫౌండర్ అండ్ చైర్ పర్సన్ నీతా ఎం. అంబానీ, సంస్థ డైరెక్టర్ ఇషా అంబానీ పిరమల్ చేతులు మీదుగా గోల్డ్ మెడల్ అందుకుంది. కాగా జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన ఎం. ప్రణవి హుజురాబాద్ పేరును జాతీయస్థాయిలో నిలిపిన పట్టణానికి చెందిన చిన్నారిని మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, 12వ వార్డు కౌన్సిలర్ తొగరు సదానందం తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# తిమ్మాపూర్ ఎస్ఐగా బాధ్యతల స్వీకరణ

**4సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బెల్లం చేరాలు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిమ్మాపూర్ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలు,జూదం, అక్రమ గంజాయి తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సాధిస్తామని అన్నారు.

# ఘనంగా శ్రీ గోదారంగనాథ స్వామివారి కళ్యాణం

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణం గుడికోట సమీపంలో గల శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి శిష్యులు, శ్రీరామానుజ పాద దాసులు వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల సరిత స్వామి యాదవ్ ల ఇంటిలో వేదపండితులు రాంగోపాల్ పంతులు పర్యవేక్షణలో ధనుర్మాసం సందర్భం గా ఘనంగా శ్రీగోదారంగనాథ స్వామివారి కళ్యాణోత్సవము, శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతమహోత్సవ కార్యక్రమములు ఘనంగా జరిగాయి.సమీప భక్తులు కార్యక్రమాల్లో పాల్గొన్ని స్వాచార్యులవారి మంగళాశాసనములు, శ్రీ గోదారంగనాథ స్వామివారి, శ్రీ సత్యనారాయణ స్వామివారి అనుగ్రహాలను పొంది తీర్థ అన్నదాన తీర్థప్రసాదాలను స్వీకరించి తరించారు.

# రైతుల ఇబ్బందులు ప్రభుత్వం గుర్తించాలి

## - వేణు గోపాల్

**సూర్య, హుజురాబాద్**

రైతు బంధు అందక రైతులు అప్పుల పాలవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతు బంధు నగదు జమ చేయాలని, డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న రైతుల బాధ ప్రభుత్వం పట్టించుకోవాలని సామాజిక కార్యకర్త నలుబాల వేణు గోపాల్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సాయం అందక యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభించిన రైతులు పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. అలాగే ప్రజా పాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, అర్హులైన అందరికీ ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఆయన కోరారు.

# ఆర్ఎంపి కుటుంబానికి తోటి వైద్యుల ఆర్థిక సహాయం



**సూర్య, వీణవంక**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు ఐరెని జితేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న మండల ఆర్ఎంపి ల వైద్య సంఘం ఆదివారం ఆ గ్రామానికి చేరుకొని మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తాత్కాలిక ఖర్చుల నిమిత్తం 35 వేలు ఆర్థిక సహాయం అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి ల సంఘం అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, నర్సింహ రాజు, ప్రభాకర్ రెడ్డి, సమ్మయ్య, శ్రీను, రాజు, రాజయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులపై దాడులు అమానుషం

## -సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



రాష్ట్రంలో వయో వృద్ధులపై జరుగుతున్న పాశవిక దాడులు అమానుషమని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఆదివారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయో వృద్ధులపై పాశవిక దాడులు-నిరాదరణ, ఆత్మహత్యలు అమానుషం అనే అంశంపై జిల్లా కేంద్రంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రం లో సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వయోధికుల చట్టం కాన్సీలియేషన్ అధికారులు పి.సి.హన్మంత్ రెడ్డి (జగిత్యాల డివిజన్) పి.శివా నందం, రాజ్ మోహన్, లక్ష్మీ నారాయణ( కోరుట్ల డివిజన్) లను సన్మానించారు.అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రధాన వక్తలుగా సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణా రెడ్డి లు మాట్లాడారు. కుటుంబాల ప్రాధాన్యత పై సిలబస్ రూపొందించి పాఠ్య పుస్తకాల్లో చేర్చాల్లన్నరు. కొత్తగూడెంలో ఇటీవల కన్నూ మిన్ను తెలియని ఓ వ్యక్తి బూటు కాళ్లతో దాడి చేసి వృద్ధ జంటను విచక్షణా రహితంగా దాడి చేయడం అందులో వృద్ధుడు మరణించిన విషయంలో పోలీసులు నిదితునిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిల్లల నిరాదరణ వేధింపులు తాళలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారని,సిద్దిపేట జిల్లాలోని పొట్లపల్లి గ్రామంలో వంతులవారిగా పోషిస్తామన్న కొడుకుల నిర్ణయానికి 90 ఏళ్ల వృద్ధుడు తనకు తానే చితి పేర్చుకొని ఆత్మాహుతికి పాల్పడం హృదయ విధారకమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించడం పట్ల తమ రాష్ట్ర సంఘము అధ్యక్షుడు పి.నర్సింహారావు తరపున అస్సోసి యేషన్ జిల్లా కార్యవర్గము కృతజ్ఞతలు తెలిపారు. తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహారావు ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో అన్ని జిల్లాల్లో,డివిజన్,మండల కేంద్రాల్లో 2016 నుంచి 800 కు పైగా వయోవృద్ధుల చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. జిల్లాలో ,వయోవృద్ధుల వేధింపుల కేసుల పరిష్కారములో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో నర్సింహ మూర్తి,కోరుట్ల ఆర్డీవో సోమ రాజేశ్వర్, మెట్ పల్లి ఆర్డీవో దూలం మధులు రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారని కొనియాడారు.తమ అస్సోసియేషన్ ప్రతినిధులను నిరాదరణకు గురవుతున్న వయోధికులు సంప్రదిస్తే సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సదస్సులో సీనియర్ సిటీజన్స్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వి.ప్రకాష్ రావు,, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ, విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షుడు పి.సతీష్ రాజు,కార్యదర్శి మానాల కిషన్,కోశాధికారి సింగం గంగాధర్,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విట్టల్, సయ్యద్ యూసుఫ్,ఎం.డి.ఎక్బాల్, చారి,మురళిదర్ , సీనియర్ సిటీజన్స్,పెన్షనర్స్ ,వివిధ యువజన, మహిళా సంఘాల జిల్లా,డివిజన్, మండల, పట్టణాల ప్రతినిధులు,వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన - సర్పంచ్ తుకారాము

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో అయోధ్య రాముని అక్షింతలకు స్థానిక హనుమాన్ దేవాలయంలో ఆదివారం పూజలు చేసి అనంతరం శివాలయం వరకు ఊరేగింపు నిర్వహించినట్టు సర్పంచ్ తుకారాం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ తుకారాం గౌడ్ మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలను ప్రతి ఇంటికి స్వయంగా తీసుకువెళ్లి ఇచ్చి వాటిని వాడుకొనే విధానం ప్రజలకు వివరించామని అదేవిదంగా ప్రతి హిందువు మన హిందూ సాంప్రదాయం పాటించాలని కోరారు. ఈ నెల 22 న మోడీ గారు చెప్పినట్టు సాయంత్రం ప్రతి ఒక్కరి ఇంట్లో 5 దీపాలు వెలిగించాలి అని రెండు దేవుని గదిలో రెండు మన గుమ్మం ముందు ఒకటి తులసి చెట్టు దగ్గర పెట్టి శ్రీ రామనామం జపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు రాజమల్లయ్య, లక్ష్మి నారాయణ కృష్ణ, గ్రామ ఉప సర్పంచ్ రాజం సురేష్ మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ తుక్కయ్యా, గ్రామ బిజెపి నాయకులు ఆనంద్ శ్రీనివాస్ సాయీ మధు బుమనందం శిరీష్ హరికృష్ణ రాజ శేకర్



అన్వేష్ గ్రామ పెద్దలు వెంకన్న లింబద్రి లతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని, పిలవగానే వచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

**సూర్య -కోరుట్ల**

పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి తమ తెలంగాణ పెన్షనర్స్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామని ఆ అస్సోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. ఆదివారం కోరుట్ల డివిజన్ కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ అస్సోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ 2024 టేబుల్ క్యాలెండర్లను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు.అనంతరం లైఫ్ సర్టిఫికేట్ టీ యాప్ ఫోలియో లో ఆండ్రాయిడ్ ఫోన్ లో నమోదుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అస్సోసియేషన్ సబ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని నిర్ణయం తీసుకున్నా మన్నారు.టీ ఉద్యోగుల జేఏసి అనుబంధముగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన అస్సోసియేషన్ రాష్ట్రంలో తమది ఒక్కటే నన్నారు. తమ అస్సోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యవర్గ ప్రతినిధులు శనివారం హైదరాబాద్ లో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించగా సానుకూలంగా స్పందించారన్నారు. తమ కోరుట్ల ,మెట్ పల్లి డివిజన్ల పెన్షనర్లకు తగు సహాయ సహకారాలు అందిస్తున్న నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావులకు, ,అలాగే ఎమ్మెల్సీ లు కల్వకుంట్ల కవిత,టి.జీవన్ రెడ్డి లకు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత జువ్వాడి నర్సింగరావు,కొమొరెడ్డి కరం,బి.జే.పి.ఎం.పి.ధర్మపురి అరవింద్, కోరుట్ల,మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్లు ,తదితర ప్రజా ప్రతినిధులు,ఆర్డీవో లు సోమ రాజేశ్వర్,దూలం మధులకు, తహాశీల్దార్లకు,ఎస్టీఓ లకి,పోలీసు అధికారులకు,అన్ని పత్రికల, లోకల్ ఛానళ్ల జర్నలిస్టులకు, తమ అస్సోసియేషన్ తరపున వారికి కృతజ్ఞతతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల డివిజన్ పెన్షనర్స్ అధ్యక్షుడు పబ్బా శివానందం,ప్రధాన కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్,లక్ష్మీ కాంతం,రాజయ్య,మురళి,సయ్యద్ సాజిద్ అలీ,శ్రీరాములు,చిలుక గంగారాం, కోరుట్ల,కథలాపూర్,మేడి పల్లి మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.






# సూర్య జగిత్యాల

## భాజపా జిల్లా అధికార ప్రతినిధిగా లక్ష్మీనారాయణ

**సూర్య,కోరుట్ల టౌన్**



భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా కోరుట్ల పట్టణానికి చెందిన కస్తూరి లక్ష్మీనారాయణను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం తను ఒక సైనికుడుగా పని చేస్తానని, పార్టీ తనను నమ్మి అప్పజెప్పిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ఆయన అన్నారు. తన నియామకానికి సహకరించిన ఎంపి అరవింద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్,జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు, భాజపా నాయకులు రుద్ర శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య జగిత్యాల అర్బన్**



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన 71 లక్షల విలువగల చెక్కులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జగిత్యాల తహసిల్దార్ కార్యాలయం లో పట్టణానికి చెందిన 71 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి ,షాది ముభారాక్ పథకం ద్వారా మంజూరైన 71 లక్షల రూపాయల విలువగల చెక్కులను ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, దావా సురేష్ ,కౌన్సిలర్ లు నక్క జీవన్, కూసరి అనిల్, కూతురు రాజేష్ , కో ఆప్షన్ సభ్యులు, అర్ ఐ రాజేందర్ రావు, నాయకులు అధికారులు, పాల్గొన్నారు.

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను పట్టబద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్య వర్గ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అద్యక్షుడు కమటాల శ్రీనివాస్, బాసెట్టి ప్రభాకర్, కప్పల శ్రీకాంత్, కార్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

## - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య - సుల్తానాబాద్: 01**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వైశ్య భవన్ లో ఎమ్మెల్యే విజయరమణారావును ఆర్యవైశ్య సోదరులు ఘనంగా సన్మానించారు. వైశ్య భవన్ లోని గాంధీజీ విగ్రహానికి ఎమ్మెల్యే విజయ రమణారావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వాసవి మాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. ఆర్య వైశ్యుల సమస్యలను పరిష్కరిస్తానని, తనను అత్యధిక మెజార్టీ తో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ. ఆర్యవైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి రామ్మూర్తి , కొమురవెల్లి భాస్కర్, పల్లా శ్రీనివాస్, ఎల్లంకి రాజన్న, వంగల వెంకట్ నారాయణ, అల్లంకి లింగమూర్తి, కాసం రామన్న, అనుగం వెంకటరాజయ్య, దైత వైకుంఠం, ఎల్లంకి హరీష్ కుమార్, కాసం సత్యనారాయణ, అల్లంకి సత్యనారాయణ, రామిడి రవీందర్. వెనిశెట్టి అంజయ్య. ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకురాలు పల్లా అపర్ణ,రామిడి హాసిని. బాదం వాణి. కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, సాయిరీ మహేందర్, దన్నాయక్ దామోదర్ రావు, చిలుక సతీష్, డి.రాజయ్య, అమిరిషెట్టి తిరుపతి లతో పాటు అధిక సంఖ్యలో ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యాను డ్రైవర్ మృతి



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

భూపాల్ పల్లి జిల్లా రేగొండ మండలం భాగిప్తిపేట స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు ,డిసిఎం వ్యాన్ ఢీకొని డీసీఎం డ్రైవర్ ఈర్ల ప్రేమ్ కుమార్ అక్కడికక్కడే మృతిచెందగా ఆర్టీసీ డ్రైవర్ తో పాటు పలువురు ప్రయాణికులు గాయాల పాలయ్యారు. పరకాల వైపు నుండి భూపాల పెల్లికి వెళ్తున్న ఫ్లిప్కార్ట్ కొరియర్ వ్యాను భూపాలపల్లి నుండి హనుమకొండ కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొనడంతో కాల్వ శ్రీరాంపూర్ మండలంకు చెందిన ప్రేమ్ కుమార్ డీసీఎం డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. ఆర్టీసీ డ్రైవర్ తో పాటు ప్రయాణికులకు గాయాలు కాగా వారిని 108 లో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి నట్లు తెలిసింది.

## యువతి వివాహానికి ఆర్థిక సహాయం

**సూర్య పెద్దపల్లి**



పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రేకులపల్లి విజయ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ రంగనాయక పెద్దపల్లి ఆర్థిక సహకారంతో పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన బాలసాని సౌజన్య వివాహానికి ఆదివారం ఆర్థిక సహాయం చేశారు. వివాహానికి పుస్తె మట్టెల కోసం రూ. 15 వేలు నగదు, పెళ్లి చీర అందించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ జైపాల్ రెడ్డి, ఆర్సీ అశోక్ కుమార్, జెడ్ సీ శాశంక, క్లబ్ అధ్యక్షులు కరుణాకర్, సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు అశోక్, తిరుపతి రెడ్డి, మధుకర్ రెడ్డి, సంపత్, మోహన్, మురళీకృష్ణ, లక్ష్మణ్, నాగరాజు, శ్రీధర్, కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## 3న సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య పెద్దపల్లి**

ఈనెల 3న నిర్వహించనున్న దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లింగమల్ల శంకర్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం కుక్క వెంకటస్వామితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆల్ ఇండియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కాళేశ్వరం జోన్ పరిధిలో 300 మందిని బెస్ట్ ఎంప్లాయిస్ గా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 3న పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మంటపంలో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే సావిత్రి భాయి పూలే 194 వ జయంతి సందర్భంగా 300 మంది ఉద్యోగులను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పొంగల వెంకటేశం, రాజేశం, దుబాసి బొందయ్య, బొంకూరి ప్రవీణ్, శివధర్, శ్రీధర్, రాజేశం, నర్సయ్య, కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జీఎఫ్ హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు రాఘువపూర్ విద్యార్థులు ఎంపిక

**సూర్య-పెద్దపల్లి రూరల్**



నేటి నుండి 3 వరకు మహబూబ్ నగర్ లో జరగబోయే హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీ పోటీలకు జడ్పీహెచ్ రాఘవాపూర్ విద్యార్థులు హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయియూ అండర్- 17 క్రీడాపోటిలకు అంపికైన సందర్భంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి హనుమంతు విద్యార్థులకు బహుమతి ఇస్తూ అభినందించారు. ఎంపికైన క్రీడాకారులు దూలం. వైష్ణవి , తిరుమల. హాసిని 10వ తరగతి, విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పిఈటీ డాక్టర్ వేల్పుల సురేందర్ తెలిపారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు యూ.రమేష్ లక్ష్మీప్రసన్న, రపత్ సుల్తానా, టి.శ్రీనివాస్, కే రాజు, కే శ్రీకర్, జయలక్ష్మి , సిఆర్పి శ్రీలత, మాలాశ్రీ, సుజన్య, తల్లి తండ్రుల దూలం. సంపత్ తిరుమల.లింగమూర్తి వీరిని అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు.

సూర్య పెద్దపల్లి

## ఒకే పేజీలో 2024 సంవత్సర క్యాలెండరు

**- రూపొందించిన సర్కార్ బడి పంతులు.**

**- ౹అందరి మన్ననలు అందుకుంటన్న సత్యప్రకాశ్ రావు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కూరపాంటి సత్యప్రకాశరావు ఒకే పేజీలో 2024 సంవత్సర గ్యాలెండర్ ను రూపొందించి పలువురితో మన్ననలు పొందుతున్నారు.2019 నుండి తేదీలను, వారాలను ఒకే పేజీలో 12 నెలలు గల సంవత్సర క్యాలెండర్ ను పొందుపరిచి, అధికారుల, తోటి ఉపాధ్యాయుల, ప్రజల ఆదరణను పొందుతున్నారు. 2024 వ క్యాలెండర్ ను తెలుగు, ఆంగ్ల భాషల్లో రూపొందించి పై భాగాన ప్రజలను చైతన్య పరిచేలా పలు సామాజిక అంశాలతో కూడిన నినాదాలను రాశాడు.అంతే కాకుండా చెట్లు పెంపకంలోనూ, సమాజ సేవ చేస్తూ, 26 సార్లు రక్తదానచేసి ఉన్నతాధికారులతో ప్రశంసలు అందుకున్నారు. ఉపాధ్యాయుడు సత్య ప్రకాష్ ను పలుమార్లు ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య అభినందించారు. ప్రజాప్రతినిధులు, మండల ఉపాధ్యాయులు అభినందించారు.

## రత్నాపూర్ లో గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో తాటి చెట్టు నుండి పడి ముక్కెర లక్ష్మణ్ గౌడ్ (40) అనే గీత కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి. చెట్టు ఎక్కి తాటి కల్లు గిస్తుండగా ప్రమాదవ శాత్తు మోకు జారీ చెట్టు పైనుండి కింద పడ్డాడు. తీవ్ర గాయల పాలు కాగా, ఆ పక్కనే ఉన్న గీత కార్మికులు కేక్కర్ల సమ్మయ్య గౌడ్ ,ముక్కెర ఓదెలు గౌడ్, పొలం వద్ద పని చేసుకుంటన్న రైతులు జక్కుల రాజయ్య, మేకల రవి, పొ న కంటి రాజయ్య లు గమనించి హుటాహుటీన హాస్పిటల్ కి తరలించారు. గీత కార్మికుడు గోదావరిఖని సర్కారు దవాఖానాలో చికిత్స పొందుతున్నాడు. ప్రభుత్వ పరంగా ఆయన కుటుంబన్ని ఆదుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఎంపీటీసీ ధర్మల రాజసంపాత్, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి కోరారు.

## కోదండ రామాలయానికి చేరిన అయోధ్య రాముని అక్షింతలు

**-పాల్గొన్న జీఎం దంపతులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అయోధ్య శ్రీరాముని పవిత్ర అక్షతలు రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని శ్రీ కోదండ రామాలయానికి చేరుకున్నాయి. సెంటినరీ కాలనీలోని మార్కెట్ చౌరస్తా నుండి భక్తుల శ్రీరామ నామ స్మరణ నడుమ భాజ భజంత్రీలతో గ్రామములోని పురవీధుల గుండా ఊరేగింపుగా శ్రీ కోదండ రామాలయానికి తీసుకొచ్చారు. అక్షింతలను రామలయంలో భద్రపరిచి అర్చకులు గోవర్ధన చారి, శ్యాంసుందర్ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.జనవరి1నాడు అక్షింతలను గ్రామంలో ప్రతి ఇంటికి అయోధ్య రాముని పవిత్ర అక్షింతలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిఎం దంపతులు నరేంద్ర అలివేణి-సుధాకరరావు , రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 2023 కు ఘనంగా వీడ్కోలు

### - అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా 2023 సంవత్సరానికి ఘనంగా వీడ్కోలు పలుకుతూ, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 2024 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కన్న కలలు సహకారం కావడానికి అన్ని వర్గాల ప్రజల సహకారం కావాలని కోరుకుంటూనానని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యూ ఇయర్ ముందస్తు వేడుకలకు హాజరైన మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కరీంనగర్ జిల్లా ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసు కుంటున్నాను అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ని ఆదరించి, ఈ రాష్ట్రంలో కొలువు వీరిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతోపాటు అభివృద్ధి సంక్షేమం నిండుగా జరగాలని అన్ని రంగాలలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందడంతో పాటు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూనానని అన్నారు.





# అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణం

### - వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

**సూర్యా చందుర్తి02**

చందుర్తి మండలం లోని నర్సింగాపూర్ గ్రామంలో కొలువై ఉన్న మోహిని కుంట మల్లికార్జున స్వామి కళ్యాణం ఆదివారం రోజున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఆలయ ఒగ్గు కళాకారులు పట్నాలు వేసి మల్లన్న కథలు వివరిస్తుండగా ఆలయ పూజారి వేదబ్రాహ్మణులచే కలిసి పూజలు చేయగా స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది ఈ మహోత్సవం లో పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించే నియోజకవర్గ ప్రజలను ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పాడి పంటలకు కొదవ లేకుండా స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి మీద ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు ఈ మహోత్సవములో బిజెపి నాయకులు మాజీ సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేకల ఎల్లయ్య పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వెంట చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ మాజీ జెడ్పిటిసి పొద్దుపొదుపు లింగారెడ్డి చందుర్తి ఎంపీటీసీ పులి రేణుక సత్యం కాంగ్రెస్ సీనియర్ నాయకులు చందుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటి రామస్వామి గొట్టే ప్రభాకర్ దారం రామచంద్రన్ ఆలయ కమిటీ సభ్యులు చింతకుంట గంగాధర్ చింతకుంట సాగర్ చింతకుంట శ్రీనివాస్ చింతకుంట బాపయ్య పూదూరి తిరుపతి మల్లారెడ్డి రామ్ రెడ్డి జిల్లాలోని వివిధ మండ లాల స్వామి వారి భక్తులు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు







# మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న శ్రీనివాస్ ను పరామర్శించిన మంత్రి

**సూర్య చిగురు మామిడి...**



చిరుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పూలు స్వప్న శ్రీనివాస్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం ప్రమర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, జెడ్పిటిసి గికురు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్, అధికార ప్రతినిధి జిల్లా ఐరెడ్డి సత్యనారాయణ జిల్లా అధికార ప్రతినిధి నేత దాసరి ప్రవీణ్ కుమార్, చిగురుమామిడి పట్టణ ప్రధాన కార్యదర్శి పూల లచ్చి రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు పొన్నం సంపత్, సీనియర్ నాయకులు కోనేటి రాములు గ్రామ అధ్యక్షుడు వంగ కనకయ్య, గ్రామ ఉపాధ్యక్షుడు కవంపల్లి సంజీవ్ యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లెళ్ళ రమేష్ సోషల్ మీడియా గ్రామ కన్వీనర్ సుంకరపల్లి అంజి పోటు మల్లారెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన కోరా జాన్సన్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ఈనెల 30వ తేదీని జగిత్యాల జిల్లా గొల్లకోటలో జరిగిన 67 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 బాలికల విభాగంలో హ్యాండ్ బాల్ గేమ్ కరీంనగర్ జిల్లాకు చెందిన కోరా జాన్సన్ విద్యార్థులు యోగేశ్వరి, రాగిణి పాలుగొన్నారు తగిన పోటీని ఇచ్చీ జె. యోగేశ్వరి "రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయింది దీనికి గాను పాఠశాల యాజమాన్యం చైర్మన్ మహిపాల్ రెడ్డి. డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరిక్రిష్ణ, సంతోష్ రెడ్డిలు విద్యార్థిని పుష్పగుచ్ఛం మెమొంటో ఇచ్చి సత్కరించారు. పాఠశాల డైరెక్టర్లు సింహాచలం హరిక్రిష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా పాల్గొనాలని ఆటలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని మా కోరా జాన్సన్ విద్యార్థులు ప్రతిరోజు ఆటల్లో శిక్షణ తీసుకుని తగిన శ్రమను కనబరుస్తూ చదువులో, ఆటల్లో ముందుంటున్నారని విద్యార్థుల అభివృద్ధే మా సంస్థ లక్ష్యం అని వారికి అన్ని విధాలా సధుపాయాలు కల్పించటంలో ఎపుడు ముంధుంటామని విద్యార్థులను అన్నిరంగాల్లో ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు . తగిన శిక్షణ ఇస్తున్న పీ.ఇ.టి దుర్గరాజుని, విద్యార్థులని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు డైరెక్టర్ సంతోష్ రెడ్డి అభినందనలు తెలియచేశారు.

# "స్ప్రేయింగ్ కిట్ " పై ట్రయిల్స్ నిర్వహించిన అగ్రికల్చర్ విద్యార్థులు

**సూర్య, జమ్మికుంట రూరల్:**





జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో మల్లారెడ్డి అగ్రికల్చర్ విద్యార్థులు రైతులకు జమ్మికుంట కెవికె ( ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం) సెంటర్ నుంచి ఇవ్వబడిన " స్ప్రేయింగ్ కిట్ " రైతులకు అవగాహన కల్పించి, వారి సహాయం ద్వారా "స్ప్రేయింగ్ కిట్" పై ట్రయిల్స్ నిర్వహించారు. ఈ "స్ప్రేయింగ్ కిట్" పిజెటిఎస్ఏయు ఏఐసిఆర్పిరి ( ప్రొఫెసర్ జై శంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ) హైదరాబాద్ వారు రైతుల రక్షణ కొరకు తయారు చేసి, కేవీకే జమ్మికుంటకు ట్రయిల్స్ కొరకు పంపారు. అగ్రికల్చర్ విద్యార్థులు రైతులు పొలాలలో రసాయానాలు చల్లే సమయంలో వారి సహకారంతో స్ప్రేయింగ్ కిట్ ధరించమని, కిట్ ఉపయోగం మీద ట్రయిల్స్ నిర్వహించారు. మన దేశంలో చాలా మంది రైతులు రసాయానాలు చల్లే సమయంలో రసాయానాలు వారి మీద పడి ప్రాణం పోయిన సంఘటనలు మన%శీ%దరికి తెలిసిందేదని, ఈ కిట్ రైతులు రసాయానాలు చల్లే సమయంలో వారికి హానీ జరగకుండా కాపాడుతుందని అన్నారు. ఈ కిట్ ట్రయిల్స్ ముగిసిన తర్వత కిట్ మీద రైతుల యొక్క అభిప్రాయం విద్యార్థులు తెలుసుకొని, కేవికే కి తెలియపరిచాలని తెలిపారు. ఈ కిట్ పై ఇంకా ట్రయిల్స్ జరుగుతున్నాయి. ఈ కిట్ మార్కెట్ లో అందుబాటులోకి రావడానికి ఇంకా సమయం పడుతు%శీ%దని కేవికే సభ్యురాలు గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఏ. ప్రశాంతి తెలియజేశారు.

# ఆటో యూనియన్ అధ్యక్షుడిగా కొత్తపెల్లి అశోక్

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆటో యూనియన్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా కొత్తపెల్లి అశోక్, ఉపాధ్యక్షులుగా, తాళ్లపల్లి సుమన్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా గుండారపు అనిల్ కుమార్, సహాయ కార్యదర్శిగా గడ్డం శ్రీకాంత్ గౌడ్, ప్రచార కార్యదర్శిగా రాచర్ల శివ ప్రసాద్ లు ఎన్నికైనారు,అనంతరం అధ్యక్షులు కొత్తపెల్లి అశోక్, మాట్లాడుతూ... యూనియన్ లోని డ్రైవర్లు, ఓనర్ల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మండల ప్రజలకు ప్రయాణికులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్యక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమ బిల్లుకై మంత్రికి విజ్ఞప్తి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు, ఎన్నారై పాలసీ రూపకల్పన గురించి రాబోయే బడ్జెట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి చట్టం చేయాలని గల్ఫ్ కార్మిక నాయకుల బృందం సచివాలయంలో మంత్రి డి. శ్రీధర్ బాబును ఆదివారం కలిసి విజ్ఞప్తి చేశారు. టిపిసిసి ఎన్నారై సెల్ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గల్ఫ్ వలస వ్యవహారాల విశ్లేషకులు మంద భీంరెడ్డి మంత్రితో వివరంగా చర్చించారు. కేరళ, పంజాబ్, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు చేపట్టిన గల్ఫ్ సంక్షేమ పథకాలను అధ్యయనం చేయాలని సూచించారు. గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషయా చెల్లింపుకు వెంటనే జీ.ఓ.విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రుద్రంగి ఆలయాలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

## - ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆది

**సూర్య రుద్రంగి**





రుద్రంగి మండల కేంద్రంలోని లక్ష్మీ నరసిం హస్వామి, అయప్పస్వామి, పెద్దమ్మతల్లి, వీరబ్ర హ్మేంద్ర స్వామి ఆలయాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మె ల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం దర్శించుకొని ప్రత్యే క పూజలు చేశారు. ముందుగా ప్రభుత్వ విప్ శ్రీనివాస్ కు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ను ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసా దాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లా డుతూ ప్రజలందరూ



సంతోషంగా ఉండా లని స్వామివారిని వేడుకోవడం జరిగి ందన్నారు. త్వరలోనే మండల కేంద్రంలోని ఆలయాలు, రోడ్లు, కార్యాలయాలు, కుల సంఘాల సమస్యలను ప్రజాప్రతినిధులు, నాయకులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు. వేములవాడ నియోజకవర్గం లోని సమస్యలు దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ముందుకు సాగుతున్నా మన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు దరఖాస్తులు చేసుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తర్రె ప్రభలత-మనోహర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి నాయకులు బైరి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చెలుకల తిరుపతి ఎర్రం గంగనర్సయ్య, పిడుగు లచ్చిరెడ్డి, సూర యాదయ్య, మాడిశెట్టి అభిలాష్, గండి నారాయణ, పల్లి గంగాధర్, గుగ్గిల వెంకటేష్, గంధం మనోజ్, ఇప్ప మహేష్, ధర్న మల్లేశం, తర్రె లింగం, దయ్యాల శ్రీనివాస్, అక్కనపల్లి శ్రీనివాస్, పూదరి మహిపాల్, గడ్డం స్వామి, గణేష్, నిఖిల్, అరవింద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

విలీన గ్రామాలను అభివృద్ధి చెందించాలని ఉద్దేశంతోనే సిరిసిల్ల మున్సిపాలిటీలో కలిపి కేటీఆర్ కోట్ల రూపాయలతో అభివృద్ధి చెందించారని ఇవన్నీ తెలియని కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిన్నం చక్రపాణి ఆరోపించారు.సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరు గ్యారం టీలకు సంబంధించిన పలు సమస్యలను మున్సిపల్ లో ప్రస్తావిచ్చి ప్రభుత్వానికి నివేదిక పంపిన చైర్మన్ పై స్థానిక కాంగ్రెస్ నాయకుడు కేకే మహేందర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.అధికారం ఉంది కదా అని ఒక మహిళా చైర్మన్ అని కూడా చూడకుండా



మతిభ్రమించి మాట్లాడుతున్నారని అనడం కేకే మహేందర్ విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. విలీన గ్రామాలను అభివృద్ధి చేయాలని సంకల్పంతో కేటీఆర్ సిరిసిల్ల మున్సిపల్ లో కలిపారని ఇందులో కేటీఆర్ కి ఎలాంటి స్వార్థం లేదని సిరిసిల్ల సమగ్ర అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ముందుకు పోతున్నాడే తప్ప ఇక్కడ ఆయనకు ఎలాంటి ఆస్తులు కూడా పెట్టుకోలేదని చక్రపాణి అన్నారు.కేక మహేందర్ రెడ్డి సిరిసిల్ల పట్టణ నేత కార్మికులపై ప్రేమను వల్కపోస్తున్నారని ఇన్నేళ్ల నుండి లేని ప్రేమ ఇప్పుడు ఎక్కడ నుండి వచ్చిందని ప్రశ్నించారు. కార్మికులకు రావాల్సిన 100 కోట్ల బకాయిలు ప్రభుత్వ నుండి ఇప్పించి నిరూపించుకోవాలని చక్రపాణి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్ దారుణం, లక్ష్మీ నారాయణ,బొల్లి రామ్మోహన్, గుండ్లపల్లి పూర్ణ చందర్,మ్యాన రవి,ఎండి సత్తార్,అన్నల్దాస్ వేణు,గడ్డం లత,బత్తుల వనజ,గుడ్ల శ్రీనివాస్,దార్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పెన్నులు,నోట్ బుక్కులు అందజేయండి..

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.

**సూర్య బోయినపల్లి**



నూతన సంవత్సరం సందర్భంగా నేడు చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. గంగాధర మండలం మధురానగర్ లోని శుభమస్తు గార్డెన్లో సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు అందుబాటులో ఉంటారు కావున కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, ప్రజలు, అధికారులు, పాత్రికేయ మిత్రులతో పాటు అందుబాటులో ఉన్న వారందరూ కలవడానికి అవకాశం కలదు.దయచేసి ఎలాంటి శాలువాలు కానీ, బొకేలు కానీ తీసుకు రావద్దని ఎమ్మెల్యే పైన ఉన్న ప్రేమ, ఆత్మీయతలను ఆయన అర్థం చేసుకోగలరని ఒకవేళ ఎవరైనా ఇవ్వదలుచుకున్నవారు చదువుకునే విద్యార్థులకు ఉపయోగపడే పెన్నులు, నోట్ బుక్కులు ఇచ్చినచో వాటిని అత్యంత పేద పిల్లలకు అందించడం ద్వారా వారి ఉజ్వల భవిష్యత్తు కోసం మనవంతు సహకారం అందించాలని కోరారు .

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

## - అధ్యక్షుడిగా నంద్యాడపు అంజయ్య

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంను ఆదివారం రోజున ఎకాగ్రీవంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నంద్యాడపు అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా కూర్మచెలం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా పోగుల మోహన్, కోశాధికారిగా తుమ్మనపెల్లి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నంద్యాడపు అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పాత్రికేయుల సమస్యలు పరిష్కరిస్తూ వారి హక్కుల సాధనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు దేశవేణి ధర్మేష్, బింగిశెట్టి వెంకటేష్, ఎలిగేటి సూర్యకిరణ్, సుగిగెపు పరుశు రాం, ఎలిగేటి ప్రదీప్, పడాల రమణ, పత్తిపాక నాగరాజు పాల్గొన్నారు.




# శాలివాహన సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల శాలివాహన సంఘం నూతన సంవత్సర 2024 క్యాలెండర్ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కోనరావుపేట శాలివాహన మండల అధ్యక్షులు వంగపల్లి పరశురాములు, దేవరాజు ఇద్దగిరి రవి భిక్కనూరు భూమలింగం వంగపల్లి శోభన్ ప్రభాకర్ బాలయ్య రామచంద్రం మొగిలిపాలెం మల్లేశం మండల యూత్ అధ్యక్షుడు వంగపల్లి రాము కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## - కట్ట లచ్చయ్య

**సూర్య బోయినపల్లి 01**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కట్ట లచ్చయ్య. నూతన సంవత్సరములో పాడిపంట సమృద్ధిగా వర్షాలు పడి రాష్ట్రం పచ్చదనంతో నిండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు .

# మిడ్ మానేరు రిజర్వాయర్ దిగువ గ్రామాలు అప్రమత్తం గా ఉండండి..

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండల మిడ్ మానేర్ రిజర్వాయర్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నేడు ఉదయం 10:00 గంటలకు ఎల్ఎండీకి నీటిసరఫరా చేసేందుకు ఎంఎంఆర్ రేడియల్ గేట్ల నుంచి ఔట్ఫ్లోలను 5000 క్యూసెక్కులకు పెంచనున్నారనీ .దిగువ గ్రామాలకు సంబంధించిన పోలీసు, రెవెన్యూ అధికారులు ,ప్రజాప్రతినిధులు, మీడియా వారు గ్రామస్తులను అప్రమత్తం చేయాలని మిడ్ మానేరు రిజర్వాయర్ అధికారులు ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు.

# ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సన్మానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదివారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పాత్రికేయులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలే పరమావధిగా తమ అక్షరాల ద్వారా ప్రజలకు అండగా నిలువాలన్నారు. ప్రజల ఇబ్బందులను తమ వార్తల రూపంలో ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. అప్పుడే ప్రభుత్వం వాటిపై దృష్టి పెట్టి పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. నూతన ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



# జీఎస్టీ నెపంతో ప్రజల పై అధిక పన్నుల భారం

## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

జీఎస్టీ నెపంతో ప్రజలపై కేంద్ర ప్రభుత్వం అధిక పన్నుల భారం మోపుతుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ రూపొందించిన నూతన సంవత్సరం -2024 క్యాలెండర్ ను ఆదివారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అద్యక్షుడు కమటాల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సెలవులు, పండుగలు, ప్రత్యేక విశేషాలతో క్యాలెండర్ రూపొందించడం పై ఛాంబర్ ఆఫ్ కామర్స్ అద్యక్షుడు కమటాల శ్రీనివాస్ తోపాటు, కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పన్నుల సరళీకరణ నెపంతో జీ ఎస్టీ రూపంలో పరోక్షంగా వినియోగదారుల పై పన్నుల భారం మోపుతోంది అని విమర్శించారు. క్రూడాయిల్ ధర బ్యారెల్ కు 105డాలర్లు ఉన్నప్పుడు డీజిల్ 50, పెట్రోల్ 70 ఉన్నది. ప్రస్తుతం క్రూడాయిల్ బ్యారెల్ ధర 85 డాలర్లు ఉంటే డీజిల్ 100 పెట్రోల్ 110 ఉన్నది. డీజిల్ ధరలు తగ్గితే నిత్యావసర వస్తువులు ధరలు తగ్గుతయి అన్నారు. ప్రభుత్వం విధించే పన్నులు సరళీకృతం గా ఉండాలని, ప్రజల పై భారం తగ్గించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్



ధర్మపురి శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సర్దికృత విధానాలతో వ్యాపారస్తులకు తోడునీడగా ఉంటుందని రాబోవు కాలంలో ప్రజా రంజక పరి పాలన కొనసాగుతుందని తెలుపుతూ ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రియ మిల్క్ పార్లర్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**01 సూర్య చిగురు మామిడి.....**



మండలంలోని సుందరగిరి గ్రామంలో ప్రియ మిల్క్ పార్లర్ ను ఆదివారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లర్ యజమాని మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో 102 వ పార్లర్ గా, తెలంగాణ రాష్ట్రంలో 182 పార్లలనుప్రారంభించామని యజమాని తెలిపారు.ప్రియ మిల్క్ పార్లర్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని డైరీ యజమాన్యానికి,మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రియా డైరీ కి సంబంధించిన పాలు, పాల పదార్థాలు, స్వీట్స్, నెయ్యి, బాదం పాలు, ఐస్ క్రీములు, లభించునని అలాగే చుట్టూ పరిసర గ్రామాలకు ప్రియా పాలను సప్లై చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మణ్, యజమాని బాబురావు, సురేందర్, నరేష్ తో యసుందరగిరి గ్రామ సామాజిక ధర్మకర్తలు రిటైడ్ సివిల్ ఇంజనీర్ జేరుపోతుల బాలచందర్, అంతడుపుల కనకయ్య, కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ తాళ్లపల్లి చిన్న రాజయ్య గౌడ్, చిగురుమామిడి గౌడ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్,గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలకు సర్వం సిద్ధం

## - కిటకిటలాడుతున్న బేకరీలు, హొటళ్లు

**సూర్య, హుజురాబాద్**

2024 నూతన సంవత్సర వేడుకల కోసం హుజురాబాద్ పట్టణంలో బేకరీలు, హొటళు ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చర్చిలు సిద్ధమయ్యాయి. నూతన సంవత్సర వేడుకల కోసం మహిళలు తమ ఇండ్ల ముందు అందమైన ముగ్గులు వేశారు. మరి కొంత మంది రంగురంగుల దీపాలతో అలంకరింపజేశారు. చర్చిల్లో నూతన సంవత్సర వేడుకల కోసం అలంకరణ చేస్తూ పాస్టర్లు ప్రార్థనలు చేశారు. అర్ధరాత్రి తమ ఇండ్ల ముందు, చౌరస్తాల వద్ద పలువురు కేకులు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



**- కిటకిటలాడిన బేకరీలు....**



నూతన సంవత్సర వేడుకల కోసం కేకులు కట్ చేసే వారంతా బేకరీలకు రావడంతో అవన్నీ పిల్లలు పెద్దలతో కిటకిటలాడాయి. పలువురు ప్రత్యేకంగా నూతన సంవత్సర వేడుకల కోసం కేకులను తయారుచేసి విక్రయించారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యాని ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. రుమాల్ రోటి, చపాతీలు, చికెన్, మటన్, ఫిష్ లాంటి ప్రత్యేక వంటకాలు సిద్ధం చేశారు. పోలీసులు నూతన సంవత్సర వేడుకలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడం కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. రాత్రి 9 తర్వాత డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను ప్రారంభించారు. ప్రత్యేక పోలీసు బలగాలతో పట్టణ వీధుల్లో రౌండ్లను వేశారు.

# సూర్య కథనానికి స్పందన

## - రమేశ్ కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పిట్టల రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా కుటుంబం వీధిన పడింది. ఈ నెల 30న సూర్య దినపత్రికలో దిక్కులేని స్థితిలో నిరుపేద కుటుంబం అనే శీర్షికతో వార్తా కథనం ప్రచురితం అయ్యింది.స్పందించిన కొలనూర్ గ్రామానికి చెందిన దాతలు వీరవేని తిరుపతి రూ.3 వేలు,వీరవేని ఎల్లయ్య రూ.500 బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఇంకా ఎవరైనా దాతలు స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# శాలువాలు, పుష్ప గుచ్ఛాలు వద్దు

## - పెన్నులు బుక్కులు ఇవ్వండి

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. నూతన సంవత్సర సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజ కవర్గ ప్రజలకు మధురానగర్ గంగాధర లోని శ్రీ శుభమస్తు ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ ప్రజలకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం12.00 గంటల వరకు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా మీ నాయకుడుగా కాకుండా మీ సేవకునిగా విన్నవిస్తున్నానని నియోజకవర్గ ప్రజలు ఎలాంటి పుష్పగుచ్చాలు కానీ శాలువాలు కానీ తీసుకురావద్దని మానవతా దృక్పథంతో చిన్నారుల కోసం పెన్నులు కానీ బుక్స్ కానీ తీసుకువస్తే పేద విద్యార్థులకు సహాయం అందించిన వారం అవుతామని అన్నారు.

# రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకుందాం

## - ప్రజల వద్దకే కాంగ్రెస్ పాలన - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**

రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకుందామని, ప్రజల వద్దకే కాంగ్రెస్ పాలన సాగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.ఆదివారం కోనరావుపేట మండలం రాజన్న గొల్లపల్లి గ్రామంలో కొత్త పంచాయతీ భవనాన్ని జడ్పీ చైర్ పర్సన్ అరుణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సేవా భావం కలిగిన ప్రతి ఒక్కరూ గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి మండలాన్ని ,నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల అభివృ ద్ధే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు .ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ సర్పంచులు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రావడం లేదని,కనీసం నెల నెల వచ్చే ఫండ్స్ కూడా రావడం లేదనీ, పెండింగ్ బిల్లుల వచ్చేలా చూడాలని తమ గోడును వెళ్లబోసుకున్నారు. అనంతరం మర్తనపేట గ్రామానికి చెందిన ఓరుగంటి సందీప్, రజిత లకు ఇటీవల గ్రహణ మొర్రి తో పాప జన్మించగా సర్జరీ చేయించేం దుకు డబ్బులు లేవని సహాయం అందించాలని ఆది శ్రీనివాస్ ను వేడుకున్నారు. వైద్య నిపుణులతో మాట్లాడి ప్రభుత్వం ద్వారా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.అంతకు ముందు కొలనూర్ గ్రామములో ఇటీవల ట్రాక్టర్ బోల్తా పడి మృతిచెందిన మెరుగు శ్రీనివాస్ కుటుంబాన్ని, మర్తనపేట, నిజామాబాద్



గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జ వసంత, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, ఎంపీటీసీ ప్రవీణ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు ఫిరోజ్ పాషా,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పర్షరాములు, నాయకులు అబ్దుల్ రషీద్,ప్రభాకర్ రెడ్డి, కచ్చకాయల ఎల్లయ్య, సత్యం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.